నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

బుధవారం 15 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 15, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES


# ప్రచారానికి కేటీఆర్

నేడు జిల్లాలో అమాత్యుడి పర్యటన

**వేములవాడ అభ్యర్థి చల్మెడకు మద్దతుగా రాక ● కథలాపూర్‌లో ప్రజా ఆశీర్వాద సభకు హాజరు**

**చందుర్తి, రుద్రంగి, వేములవాడ, తంగళ్లపల్లిలో రోడ్‌షోలు**



.. 10లో

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బుధవారం వేములవాడ నియోజకవర్గానికి వస్తున్నారు. ఉదయం 11గంటలకు కథలాపూర్ మండల కేంద్రంలోని కాలువ పక్కన మైదానంలో వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించే కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరై ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు రుద్రంగి, 01.30 గంటలకు చందుర్తి, 2గంటలకు కోనరావుపేట, 3.30గంటలకు వేములవాడ, 6గంటలకు తంగళ్లపల్లి మండలాల్లో రోడ్‌షోలో పాల్గొననుండగా, పార్టీ నాయకులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14(నమస్తే తెలంగాణ)/కథలాపూర్

## మీ దీవెనలతోనే సేవ చేసే అవకాశం

పదిహేను ఏండ్ల నుంచి మీ అందరి ఎమ్మెల్యేగా సేవ చేసే గొప్ప అవకాశం ఇచ్చినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దశాబ్దాపున్నర కాలంగా అందరి ఆదరాభిమానాలు, చల్లని దీవెనలతో మీ సుఖసంతోషాల్లో భాగమయ్యా. అందుకు సంతోషంగా ఉన్నది. ముఖ్యంగా పదేండ్లలో తెలంగాణలోనే సిరిసిల్లను ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం మాటల్లో చెప్పలేనంత ఆనందాన్నిచ్చింది. మీ అందరి తోడ్పాటు వల్లే ఇది సాధ్యమైందని మనవి చేస్తున్నా.

- మంత్రి కేటీఆర్

ఆసరా పింఛన్ లబ్ధిదారురాలు గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గోగు బాగవ్వ పేరిట వచ్చిన మంత్రి కేటీఆర్ సందేశాత్మక పత్రం





రైతుబంధు లబ్ధిదారుడు గంభీరావుపేటకు చెందిన ఇర్రి ఎల్లయ్యకు మంత్రి కేటీఆర్ సందేశ పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# నేను మీ కల్వకుంట్ల తారకరామారావు

## గడపగడపకూ రామన్న సందేశం

- సంక్షేమ పథకాల కింద లబ్ధిని వివరిస్తూ లబ్ధిదారుల పేరిట కరపత్రాలు
- 'కారు గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధి, సంక్షేమ పాలనను కొనసాగిద్దాం' అని పిలుపు
- ఇంటింటికీ వెళ్లి అందిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు ● సంబురపడుతున్న లబ్ధిదారులు

కరపత్రం చూపిస్తున్న ఆసరా పింఛన్ లబ్ధిదారు గోగు బాగవ్వ

'అసెంబ్లీ ఎన్నికల వేళ కారు గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధి, సంక్షేమ పాలనను కొనసాగిద్దాం.. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్‌కు అండగా ఉందాం..' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ సందేశం పంపించారు. 'నేనే మీ కల్వకుంట్ల తారకరామారావు'ను అంటూ లబ్ధిదారుల పేరు మీద కరపత్రాలు ముద్రించగా, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ అందిస్తున్నారు. ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ ఇలా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ముద్రించిన కర పత్రాలను ఇస్తున్నారు. అమాత్యుడు రామన్న తమ పేరిట పంపిన సందేశాన్ని చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్‌ను మరోసారి సిరిసిల్ల ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో చెబుతున్నారు.

- సిరిసిల్ల, నవంబర్ 14

.. 12లో

### కారు గుర్తుకే ఓటేసి రుణం తీర్చుకుంట

నాకు ఆసరా పింఛన్ ఇచ్చి తిండిపెడుతున్న కేసీఆర్ సార్‌కు ఓటేత్త. మాలాంటి ముసలోళ్లను కేసీఆర్ సార్ పెద్ద కొడుకులెక్క ఆదుకుంటుండు. నాకు పిల్లలు లేరు. అయినా కేసీఆర్ సార్ ఇచ్చే పింఛన్‌తో బతుకుతున్న. ఏ దిక్కులేకుండా బతుకుతున్న నాకు దేవునోలె నెలనెలా రూ.రెండు వేలు ఇచ్చి ఆదుకుంటుండు. నా చెల్లె దగ్గర ఉంటున్న. నాకు వచ్చే పింఛన్ నా చెల్లకు ఇస్తే నన్ను సాదుతంది. నేను బీడీలు చేస్తూ నా ఖర్సులు ఎల్లదీసుకుంటున్న. కేసీఆర్ సార్ ఇచ్చే పింఛన్‌తోనే నాకు ధైర్యం అచ్చింది. నేను సచ్చేదాక సారును మరువ.. ఇన్నేండ్ల నుంచి ఆయన సోమ్ము తింటున్న. కారు గుర్తుకే ఓటేస్తా. మళ్లీ నాకు పింఛన్ పెంచుతనని అంటుండు. ఈ సారి ఎలక్షన్లల కారు గుర్తుకే ఓటేసి రుణం తీర్చుకుంట.

- గోగు బాగవ్వ, ఆసరా పింఛన్ లబ్ధిదారురాలు (గంభీరావుపేట)

# రేవంత్ ఓ అజ్ఞాని



వేములవాడలో బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

- వ్యవసాయం దండుగన్న చంద్రబాబు శిష్యుడు ఆయన
- రైతులపై కపటప్రేమను ప్రదర్శిస్తున్నడు
- మోటర్లు ఏవి పెడుతరో తెలియకుండా మాట్లడుతున్నడు
- 10 హెచ్‌పీ వాడితే మూడు గంటల కరెంటే చాలంటున్నడు
- మాయమాటల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ధ్వజం
- వేములవాడలో బూత్ కమిటీ ఇన్‌చార్జిలు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో దిశానిర్దేశం
- ఇంటింటికీ వెళ్లి అభివృద్ధిని వివరించాలని విజ్ఞప్తి

.. 10లో

# ఆశతో రాలేదు.. ఆశయంతో వచ్చా



వేములవాడ రూరల్ : వట్టెంలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- ఒక్క అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా
- నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- 3 గంటల కరెంట్ కావాలా..? 24గంటలు కావాలా..?
- ప్రజలారా మీరే ఆలోచించాలి
- వట్టెంల, ఫాజుల్‌నగర్, తుర్కాషీనగర్, నమిలిగుండుపల్లి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

.. 12లో

# మోసపోతే గోసపడుతం

- బీఆర్ఎస్ అంటే వెలుతురు.. కాంగ్రెస్ అంటే చీకటి
- ఏది కావాలో ఆలోచించండి ● సంక్షేమానికి చిరునామా కేసీఆర్
- అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

.. 11లో



రామడుగులో శ్రేణులతో కలిసి ర్యాలీగా వస్తున్న చొప్పదండి అభ్యర్థి సుంకె రవిశంకర్



గన్నేరువరం : చాకలివాని పల్లిలో యువజన విభాగం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి

# కాంగ్రెస్ మాయలో పడద్దు ఆగం కావద్దు

- ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు తెచ్చుకోవడమే
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- 200 మంది బీఆర్ఎస్‌లో చేరిక

.. 10లో